

గంగాధర: వెంకటాయపల్లిలో మటన్ సెంటర్ నిర్వాహకుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గంగాధర: లక్ష్మీదేవిపల్లిలో వృద్ధులను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



చొప్పదండి: ఏడో వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, నాయకులు

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి

చొప్పదండి, నవంబర్ 19: చొప్పదండి పట్టణంలోని ఏడో వార్డులో ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. ప్రభుత్వ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి సుంకె రవిశంకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గంగాధర, నవంబర్ 19: మండలంలోని వెంకటాయపల్లి, లక్ష్మీదేవిపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇక్కడ ఉపసర్పంచ్ వేముల శ్రీధర్, నాయకులు తాళ్ల రవి, పొన్నం పరశురాములు, రాంరెడ్డి, జలందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

మల్యాల, నవంబర్ 19: మండలంలోని మానాల గ్రామానికి చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఆదివారం గంగాధర మండలం బూరుగుపల్లిలోని నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే, సుమారు 120 మంది యూత్ సభ్యులు ఎమ్మార్పీఎస్ నాయకులు నలువాల సంజీవ్, వేణు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. జడ్పీటీసీ కొండపలుకుల రామ్మోహన్ రావు, పార్టీ మండలాధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, నాయకులు నెల్ల రాజేశ్వర్ రెడ్డి, నలువాల బుచ్చయ్య, ఎడిపెల్లి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



నటుడు సుమన్‌కు ప్రసాదాన్ని అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు

వేములవాడ టౌన్, నవంబర్ 19: కార్తీకమాసం సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయం ఆదివారం రద్దీగా కనిపించింది. భక్తులు వేకువజామునుంచే పవిత్రస్నానాలు ఆచరించి, కల్యాణకట్టలో తలనీలాలను సమర్పించుకున్నారు. రాజన్నకు కోడెమొక్కు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. రాజన్నను 15వేలకు పైగా భక్తులు దర్శించుకోగా రూ.14లక్షల ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. కాగా, స్వామివారిని హైకోర్టు జస్టిస్ లక్ష్మీనారాయణ, ప్రముఖ సినీనటుడు సుమన్, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఉపప్రధానార్చకుడు నమిలకొండ రాజేశ్వరశర్మ, పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, అల్లి శంకర్, జడ్జికి ఆలయ ఈవో కృష్ణప్రసాద్ వారికి ప్రసాదాన్ని అందజేశారు. ఇక్కడ వేములవాడ కోర్టు ఇన్‌చార్జి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్, డీఎస్పీ నాగేంద్రాచారి, పట్టణ సీఐ కరుణాకర్, వేములవాడ కోర్టు సూపరింటెండెంట్ కొట్టెపల్లి అంజయ్య ,ఆలయ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ కూరగాయల శ్రీనివాస్ ఉన్నారు.

## విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

### ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



బాధితురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కొడిమ్యాల, నవంబర్ 19: మండల కేంద్రంలో విద్యుదాఘాతంతో ఆదివారం ఉదయం ఓ ఇల్లు దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కవిత కూరగాయలు విక్రయిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నది. కాగా, గ్రామానికి చెందిన ఎండ్ల శ్రీను ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. ఆదివారం ఉదయం ఇంటి ఎదుట పనులు చేసుకుంటుండగా ఒక్కసారిగా ఇంట్లో నుంచి మంటలు చెలరేగాయి. స్థానికులు నీళ్లు తెచ్చి మంటలను ఆర్పివేశారు. ఇంట్లో మహిళా సంఘానికి సంబంధించిన రూ. 50 వేల నగదుతో పాటు సామగ్రి పూర్తిగా దగ్ధమైనట్లు స్థానికులు తెలిపారు. సుమారు రూ. లక్షా 50 వేల నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వెళ్లి పరిశీలించారు. ప్రమాద వివరాలు అడిగి తెలుసుకొని రూ. 10 వేల నగదుతో పాటు నిత్యావసర వస్తువులు, దుస్తులు అందచేశారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ మెన్నేని స్వర్ణలత, సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, ఎమ్మెల్యే సతీమణి దీవెన, వైస్ ఎంపీపీ ప్రసాద్, ఎంపీటీసీ సామల్ల లక్ష్మణ్, కోఆప్షన్ సభ్యులు నసీరొద్దీన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశం, నాయకులు ఏలేటి నర్సింహరెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, కాయిత రాజు, నేరెళ్ల మహేశ్, రాచకొండ చంద్, మాంకాళి గంగయ్య, తదితరులున్నారు.

## ఆలయానికి విరాళం

కొడిమ్యాల, నవంబర్ 19: మండల కేంద్రంలో చేపడుతున్న శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి నాచుపల్లి గ్రామానికి చెందిన బోడ్ల గణేశ్ –శ్రీలత దంపతులు రూ. 25,116 విరాళంగా అందజేశారు. నగదును ఆలయ పూజారి నాగరాజు రమేశ్‌కు ఇచ్చారు. దాతలకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

## కాంగ్రెస్‌లో కార్యకర్తలకు గుర్తింపు లేదు



మాట్లాడుతున్న నాగి శేఖర్

- 20 ఏళ్లుగా పార్టీ కోసం పని చేసినా గుర్తించలేదు
- మేడిపల్లి సత్యం నోరు అదుపులో పెట్టుకోవాలి
- బీఆర్ఎస్ నాయకుడు నాగి శేఖర్

గంగాధర, నవంబర్ 18: 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం అలుపెరుగకుండా పని చేసినా అధినాయకత్వం తనను గుర్తించలేదని, కాంగ్రెస్‌లో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు లేదని బీఆర్ఎస్ నాయకుడు నాగి శేఖర్ పేర్కొన్నారు. గంగాధర మండలం మధురానగర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌పై కాంగ్రెస్ నాయకుడు మేడిపల్లి సత్యం అసత్యపు ఆరోపణలు చేస్తున్నాడని, నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. లేదంటే గ్రామాల్లో తిరగనివ్వమని హెచ్చరించాడు. రవిశంకర్‌ను తిరిగి ఎమ్మెల్యేగా గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. చొప్పదండిలో కాంగ్రెస్ పార్టీ స్థానికేతరుడికి టికెట్ కేటాయించిందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, సర్పంచులు వేముల లావణ్య–అంజి, మడ్లపెల్లి గంగాధర్, వేముల దామోదర్, ఎంపీటీసీ ద్యావ మధుసూదన్‌రెడ్డి, నాయకులు రామిడి సురేందర్, బొల్లాడి శ్రీనివాస్‌రెడ్డి, వాసాల గంగాధర్, వడ్లూరి ఆదిమల్లు, మడ్లపెల్లి రమేశ్, సుంకె అనిల్, సముద్రాల అజయ్, ఎండీ అబ్బాస్, నల్ల నరోత్తంరెడ్డి, ఇరుగురాల రవి, తూం తిరుపతి, సముద్రాల ఓంకార్, ద్యావ సంజీవ్, శనిగరపు వెంకటేశ్, గంగాధర మోహన్, గంగాధర నగేశ్, జక్కుల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

గంగాధర, నవంబర్ 19: మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన కోల రాధ, దూస సతీశ్, కొలెపాక లక్ష్మణ్, మంజుల దంపతుల కుమారుడు బాబు ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాలను ఆదివారం నాయకుడు తూడి లచ్చయ్య యువసేన సభ్యులు పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున నగదు, 25 కిలోల బియ్యం పంపించగా, అందజేశారు. తూడి లచ్చయ్యకు బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



బాధిత కుటుంబసభ్యులకు నగదు అందజేస్తున్న తూడి లచ్చయ్య యువసేన సభ్యులు

## ఘనంగా పోచమ్మ బోనాలు



గూడెంలో పోచమ్మ బోనాలతో ర్యాలీ తీస్తున్న మహిళలు

ముస్తాబాద్, నవంబర్ 19: గూడెంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట అనంతరం ఆదివారం గ్రామంలోని వివిధ సంఘాల మహిళలు బోనాలు తీసి నైవేద్యం సమర్పించారు. గౌడ , ముదిరాజ్, శాలివాహన (కుమ్మరి), వడ్ల–కమ్మరి ,గంగపుత్ర (బెస్త) సంఘాల ఆధ్వర్యంలో బైండ్ల వారి ఆటపాటలు, శివసత్తుల పునకాలు, డప్పు చప్పుళ్లతో చిందులు వేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించారు.

## ఓటర్లకు అవగాహన

కోనరావుపేట, నవంబర్ 19: మర్తనపేట, ధర్మారం, శివంగాళపల్లిలో ఎస్ఐ ఆంజనేయులు ఓటర్లకు అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో పుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు మద్యం, డబ్బు ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఇక్కడ ఏఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు